# కేటీ 'సత్య'దర్శనం



నీలంరాజు లక్ష్మీప్రసాద్

బైరన్ కాథరీన్ . దర్శనీ డియానీ
ఎక్ హార్ట్ టోల్ . వధూరామ్
హీబ్రూ దార్శనికులు

# కేట్ 'సత్య'దర్శనం

నీలంరాజు లక్ష్మీప్రసాద్

**కేటీ 'సత్య'దర్శనం**

© నీలంరాజు లక్ష్మీప్రసాద్

మొదటి ముద్రణ : 2015

కాపీరైటు కలదు.

కవర్‌పేజి : అన్వర్

**వెల : 150/-**

*సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :*
**నవోదయ బుక్‌హౌస్**
ఆర్యసమాజ్ మందిర్ ఎదురు వీధి,
కాచిగూడ, హైదరాబాద్-27.
ఫోను : 24652337

అడ్రసు :
**నీలంరాజు లక్ష్మీప్రసాద్**
91/3 ఆర్.టి., విజయనగర్ కాలనీ,
హైదరాబాద్-500 057.
ఫోన్ : 23346115

ముద్రణ :
**అనుపమ ప్రింటర్స్**
గ్రీన్‌వ్యూ, 126, శాంతినగర్, హైదరాబాద్-28.
ఫోన్ : 23391364, 23304194
Email: anupamaprinters@yahoo.co.in

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | 'కేటీ'కి  సత్యదర్శనం | 1 |
| 2. | బాహ్యా  ప్రేమ నీలోనిదే | 3 |
| 3. | ఆలోచన : విచారణ | 6 |
| 4. | కృతజ్ఞతా క్షేత్రం | 8 |
| 5. | ఆలోచన అంతమైతే  ప్రేమ ఝరి | 10 |
| 6. | నీ హృదయం ఎల్లవేళలా పరిపూర్ణమే | 12 |
| 7. | పరిపూర్ణతకు భాగస్వామి అవసరమా? | 15 |
| 8. | విచారణ సల్పనివారి స్థితి | 17 |
| 9. | సమస్యలన్నీ మానసికమైనవే | 19 |
| 10. | వినడం గొప్పకళ | 21 |
| 11. | మరణానుభవం మానసికం | 23 |
| 12. | ప్రేమ చూస్తూ కూచోదు | 25 |
| 13. | ఇంటికో బోధకుడు | 27 |
| 15. | ఆలోచనల వ్యర్థత | 30 |
| 16. | ఉన్నది ఉన్నట్లు చూడడం | 33 |
| 17. | ప్రేమ అతి విశాలమైనది | 35 |
| 18. | ఈ బంధుత్వాలు నీ స్వేచ్ఛ కొఅకే | 37 |
| 19. | మనందరివీ నిండు జీవితాలే | 39 |
| 20. | దయ కోరకు; దయ చూపించు | 42 |
| 21. | విచారణ ఒంటరితనాన్ని అంతమొందిస్తుంది | 45 |
| 22. | మనం స్వయం సమృద్ధులం | 47 |
| 23. | పిల్లవాడు ఏడ్వడం అసహజమా? | 49 |
| 24. | ఆలోచన ఆత్మకు శత్రువు | 52 |

25. ‘ఉన్నదాని’పై ప్రేమ 55

26. మనసుకు స్పష్టత అవసరం 57

27. విధి బలీయం 59

28. అంతా మన మేలుకే అవునా? 61

29. ఈ మహాన్ ప్రేమను ఎలా జీవించాలి? 64

**దర్శని డియానీ**

30. వేదాంత, కాథలిక్ దర్శనాలు 69

31. నీరు, నీటిలో కలిసినట్లు 73

32. ప్రేమా, ఆనందమూ రెండూ నీలోనివే 76

33. మనిషిపై రంగుల ప్రభావం 78

34. ఉన్నది ఒకటే 81

35. సాక్షివవు; భయం వీడుతుంది 83

36. మనసు యొక్క అల్లిక చిత్రాలు 85

37. భగవంతుడంటే హద్దులు లేని స్వేచ్ఛ 87

38. సమర్పణ భావం 90

39. తమ చిత్రంలో ఇమడనిది నమ్మరు 93

40. గణేశానుగ్రహం 95

**ఎక్‌హార్ట్ టోల్**

41. ‘నిశ్చలత్వం’ ద్వారా చూడు 101

42. నీవు ఎఱుకవే 104

43. అహం విలయతాండవం 106

44. అపరాధ భావం 108

45. నిన్ను నువ్వు తెలుసుకుంటేనే శాంతి 110

46. ఆలోచన, భాష, వ్యక్తిని సృష్టిస్తై 112

47. అగ్ని పరీక్ష : అధిక కృప 114

48. అమనస్కుని చూపు 116

**వధూరామ్; రామ్‌భరోసా**

49. నా ఠాకూరే నాకు రక్ష 121
50. నీతిగా వుండాలి కానీ... 124
51. సహాయపడటం అతడి నైజం 127
52. మంచి బతుకు 130
53. తండ్రి ఆడిన ‘అబద్ధం’ 133
54. మన ఆరాటమొకటే విలువైనదేమో? 139

**హీబ్రూ గురువులు**

55. ధ్యానానికి వేళ అవసరమా? 145
56. భగవంతుడి నివాసమేది? 149
57. మార్చగలిగింది ప్రేమ ఒక్కటే 152
58. యావచ్ఛక్తినీ వినియోగించామా? 156
59. మనం చేసే దానాలు 160
60. అహం అనే ఝంకారం 164
61. క్షణ క్షణ జీవితం 167
62. నిజ విశ్వాసం 170
63. సామ్యూల్ అసలు భీతి 174
64. ఈ హిందూ దేవుళ్ళు ఎంత విచిత్రమైనవారో! 175
65. అర్పిత ఆహారం 180

# ఈ పుస్తకంలో....

'బార్సో నగరంలో 'కేటీ' దీపం వెలిగింది' అని అక్కడివారు చెప్పుకోసాగారు. వారికా వెలుగు కనిపించినట్లు మాట్లాడుకోవటం ప్రారంభించారు. (పుట 2)

ఒంటరితనం నుంచి తప్పించుకొని, ప్రేమైక జీవితం గడపడానికి తమకెవరో ప్రత్యేక వ్యక్తి లభించాలని ఆశిస్తారు; ఇదొక మిథ్య అనుకోవచ్చు (పుట 4)

కేటీ చెప్పే ఈ "కృషి" మనిషిని ఒంటరితనం నుంచి విముక్తుణ్ణి చేస్తుంది. 'మన ఆలోచనా సరళిని పరిశోధించి ఏది నిజమో గ్రహిస్తే, మనకెప్పటికీ ఒక జీవిత భాగస్వామి వున్నా లేకపోయినా, ఒంటరితనమనేది వుండదు. (పుట 10).

'ఈ విచారణ చేయడమారంభించింది నేనే కానీ, ఇప్పుడైతే విచారణ నన్ను చేస్తున్నది' అంటుంది కేటీ. (పుట 18)

మరణం కేవలం ఆలోచన అంతమవడం...విచారణ చొఱలేని చీకటి బిల మనేది లేదు. నువ్వీ విచారణ పెంచిపోషిస్తే ఇది నీలో జీవిస్తుంటుంది. ఆ తర్వాత తనకుతానే జీవిస్తూ, నిన్ను పోషిస్తూ, నీకు పుష్టిని కలగజేస్తుంది. జీవితంలో నువ్వు భరించలేని బాధ నీకెప్పుడూ ఇవ్వబడదు. దీనినొక వాగ్దానంగా భావించు. మరణాను భవమనేది కేవలం మానసిక అనుభవమే. (పుట 24)

'నువ్వు సుఖంగా జీవించలేకపోతే ఈ కృషి సలుపు. నీకు అసుఖంగా కనిపించే సమస్తమూ నీ ఆత్మ సాక్షాత్కారానికే. ప్రపంచంలో కనిపించే ప్రతి ఒక్కటీ నీ మిత్రునిగా పరిగణించే వరకూ, నీ కృషి పూర్తి కానట్లే' కేటీ. (పుట 26)

'నా యెడల జరిగేదంతా నా కొఱకై మాత్రమే జరుగుతున్నది; నన్ను బాధించ డానికి కాదు' : కేటీ (పుట 28).

(అమిత క్రౌర్యాన్ని అనుభవించిన వారికి) ఈ విచారణ ప్రాశస్త్యం నేర్పింది కేటీ. నేర్చుకున్నవారు ఈ నూతన దృష్టి తమకిచ్చినందుకు కృతజ్ఞత తెలిపిన వారున్నారు. (పుట 28)

'నేను ఆలోచనను వదిలేయలేదు. అవగాహనతో ఎదురు వెళ్తాను' అంటుంది కేటీ. (పుట 32)

'ఎవరితోనైతే మనం కలిసి జీవిస్తున్నామో – భర్త, సంతానం, దగ్గరి బంధువులు – వీరే మన నిజమైన గురువులు. మనం చూడనిచ్ఛగించని సత్యాన్ని మనం చూచేటంత వరకూ తరుముతారు' కేటీ. (పుట 38).

'మన శరీరం అంతమయిపోతున్నదని మనం భయపడుతున్నాం' అని అనకుంటాం. కానీ అది నిజం కాదు. మనం భయపడేది మన వ్యక్తిత్వం (Indentity) అంతమవ నున్నదని. కానీ విచారణ సల్పినప్పుడు, మరణమైనా వ్యక్తిత్వమైనా, అవి కేవలం కరుడు గట్టిన ఆలోచనలని మనం గ్రహిస్తాం' కేటీ. (పుట 41)

'నీ ఆనందం నీకు దక్కకుండా, ఎచ్చట వెనక్కు మరల్చావో, ఈ కృషి నీకు చూపిస్తుంది' కేటీ. (పుట 42)

'ఒక్క మనిషినైనా షరతులు లేకుండా సంపూర్ణంగా ప్రేమించగలిగావంటే, అందర్నీ అలాగే ప్రేమించగలవన్న మాట' కేటీ (పుట 43).

'మన ఆలోచనను విచారణకు గురిచేసి, ఏది నిజమో తెలుసుకున్న తర్వాత మనకో జీవిత భాగస్వామి వున్న లేకపోయినా, మన ఒంటరితనం బాధ అనుభవించం" కేటీ (పుట 46).

విచారణ మనసత్తలోనున్న స్వాభావికమైన ఒక భాగాన్ని సజీవంగా వెలికి తెస్తుంది. కొంతకాలం ఈ సాధన కొనసాగినట్లయితే విచారణ తానంతట తానే ఒక సజీవశక్తిగా రూపొందుతుంది. ఆలోచనలు తటస్థపడినప్పుడల్లా, ఈ స్వాభావిక భాగం కూడా రంగ ప్రవేశం చేస్తుంది. (పుట 47)

ఈ కృషి సల్పుతూ వున్నవాంటే నీకు సంబంధించి నంతవరకూ గతంగానీ, భవిష్యత్తుగానీ లేకపోవడమంటే ఏమిటో స్పష్టంగా కనిపిస్తుంది. (పుట 47)

'ఈ కృషి ఇంత సరళమే గనక కాకపోయినట్లయితే, నేను దీనిని చేజిక్కించుకో గలిగే దాన్ని కాదు' కేటీ (పుట 50).

ఈ ఆలోచన లేకపోతే నేనేమైపోతాను? 'ప్రశాంతంగా అయిపోతాను'. ఈ ప్రశాంతంగా వున్నాను అనే ఆలోచన కూడా లేకుండాపోతే ఏమవుతావు?' అంటుంది కేటీ. మహాశాంతి నిండుతుందేమో! (పుట 53)

స్వేచ్ఛ, లేక విముక్తి ఎలా సాధించాలి? అనే ప్రశ్న బదులు, 'నీ సహజ స్వేచ్ఛ నుండి ఎందుకు వైదొలిగావు?' అనే ప్రశ్న వేస్తున్నది కేటీ. (పుట 54)

ఇంకొకర్ని వివాహమాడటమలా వుంచి 'ముందు నిన్ను నువ్వు వివాహమాడు' అంటుంది కేటీ. 'నీ జీవితమంతా నిన్నే నువ్వు కోరుతున్నావు'. (పుట 56)

'మనసు పనిచేయటం లేదు. ఆశ్చర్యంగా మార్పు సంభవిస్తుంది; సంభవింప జేసింది నిశ్శబ్దం, నిశ్చలత్వం, సావధానత; అంతులేని ఆలోచన, ఆదర్శాల వేట కాదు' కేటీ (పుట 57)

తాను ప్రార్థించవలసి వస్తే 'నా ప్రార్థన ఇలా వుంటుంది: భగవాన్, ఇతర్ల ప్రేమను ఆశించుట, వారి మెప్పును కోరుట, మొదలైన వాటి నుంచి నన్ను కాపాడు' కేటీ (పుట 64)

'నా గొడవ (కథ–వ్యథ) అనేది గనక లేకపోతే మనమే పరిస్థితులలోనైనా విజయబావుటా ఎగురవేస్తూనే వుంటాం' కేటీ. (పుట 64)

## దర్శని డియానీ

మార్మిక క్రిస్టియన్ సిద్ధాంతాల ననుసరించి భగవంతుడు సార రూపంలో, ఇక్కడి జీవులలో 'లోన' వున్నాడనీ, భారతీయ వేదాంతాన్ననుసరించి, భగవంతుడు ఇక్కడ రూపనామాలతో చరిస్తున్నడనీ నమ్ముతుంటారు. ఇంతే తేడా, మరే భేదమూ లేదు. (పుట 71)

'నిన్ను నేను ప్రేమిస్తున్నాను' అనే మూడు పదాలయొక్క నిజమైన అర్థం 'నీతో నేనున్నప్పుడు, నన్ను నేను ప్రేమించుకుంటున్నాను' అని. (పుట 77)

సామాన్యుడి మీదైనా, అసామాన్యుడి మీదైనా, తేడా లేకుండా సూర్యుడు ఏ విధంగానైతే తన కాంతిని ప్రసరిస్తుంటాడో, అదే విధంగా సత్యం, సాధారణులకైనా అసాధారణులకైనా నిరాటంకంగా అందుబాటులోనే వుంటుంది. షరతేమిటంటే, వీరు కానీ వారు కానీ మనసును దాటి అవతలకు వెళ్ళాలి. దుర్మార్గుడైనవాడు కూడా మనసును దాటితే దేవుణ్ణి తెలుసుకోగలడు. ఒకసారి గనక ఈ పనిచేశాడంటే, పరివర్తన సంభవిస్తుంది. (పుట 85)

'విశ్వంలోని ప్రతి ఒక్కజీవికీ ఆ రకమైన (విశ్వాన్ని రూపకల్పన చేసుకోడం) వుంటుంది. అన్ని జీవులూ అన్ని పదార్థాలూ, ఆఖరికి చిన్న ఇసుక రేణువులతో సహా, తన మూలానికి తిరిగి వెళ్ళాలనే, బలీయంగా కోరుతూ వుంటుంది' డియానీ. (పుట 86)

'నా అనుభవంలో భగవంతుడు హద్దులులేని స్వేచ్ఛ; హద్దులులేని స్వేచ్ఛే భగవంతుడు' : డియానీ (పుట 89)

## ఎక్‌హార్ట్ టోల్

నిశ్చలమైన ఒక చెట్టును గానీ, మనిషినిగానీ నువ్వు చూస్తున్నప్పుడు, ఆ చూస్తున్న దెవరు? మనిషికన్నా లోతైనది చూస్తున్నది. చైతన్యం, తన సృష్టివంక చూస్తున్నది. ఆధ్యాత్మికంగా మేల్కొనడమంటే, ఆలోచన అనే స్వప్నావస్థ నుండి మేల్కొనడమే. (పుట 102)

'తెలియని తనంలో' హాయిగా సంతోషంగా వుండగలిగితే...'లోతైన తెలియడం జనిస్తుంది (పుట 103)

మనసు ఎప్పుడూ 'ఇది చాలదని' అనుకుంటూ వుంటుంది. చాలకపోవటం దాని లక్షణం. అందువల్ల ఎప్పుడూ 'మరింత కావాలి' అనే దాని దురాశ ప్రదర్శిస్తూ వుంటుంది. (పుట 104)

ఈ సహించలేని, భరించరాని విసుగు కూడా నువ్వెవరో నీకు తెలియజేయడానికి, నువ్వు ఏది కాదో నీకు చూపించడానికి వచ్చిందన్న మాట. (పుట 104)

ఎఱుకలో వ్రేళ్ళూనని ఆలోచన యావత్తూ స్వార్థానికి మాత్రమే దారితీస్తుంది. (పుట 106)

తాను 'ఒప్పు' అనుకున్నది ప్రకటించటం ద్వారా తాను ఉత్తముణ్ణి అనుకుంటాడు. అలా 'ఉత్తముణ్ణి' అని అనుకోడం ద్వారా 'స్వ' బలపడుతుంది; అంటే అహం అనే భ్రమ బలపడిందన్న మాట. (పుట 107)

బౌద్ధులు చిరకాలంగా ఎరిగినదీ, భౌతిక శాస్త్రవేత్తలు ఈనాడు రూఢిపరుస్తున్న విషయమేమిటంటే, మరి దేనితోనూ సంబంధం లేకుండా పూర్తిగా వేరుపడి ఉండి పోయిన వస్తువులుగానీ, సంఘటనలు గానీ ఏవీ వుండవు, అనే సత్యం (పుట 109)

ఇప్పుడున్నది (what is) అంటే, కనిపిస్తున్న దానిని శిరోధార్యమని అంగీకరించా మంటే, జీవితం యొక్క 'శక్తి, తెలివి'తో మనం జతపడ్డామన్న మాట. (పుట (109)

స్పష్టంగా కనిపించే ఒక సత్యమేమిటంటే 'నేనున్నాను' అనే ఈ బలీయమైన భావం ఈ జ్ఞానం, ఈ 'ఇప్పుడు' ఒకటైవున్నాయి. ఇది ఎప్పుడూ ఇలానే వుంటుంది. (పుట 110)

జీవితంలో నీ పరిస్థితులను నీవనుకున్న ప్రకారం చక్కదిద్దినందువల్ల నీకు శాంతి లభించదు; లోలోన, సాక్షాత్తూ నువ్వెవరో తెలుసుకున్నందువల్లనే నీకు శాంతి లభిస్తుంది. నీవెవరో నీకు తెలియనంతకాలం, పునర్జన్మ ఎత్తినా, అది నీకే మాత్రం సహాయపడదు. (పుట 111)

'ఇది నాకే ఎందుకు సంభవించాలి?' అనే ప్రశ్న వేసుకోకుండా ఉంటే, 'సమర్పణ' జరిగినట్టు, 'ప్రపత్తి నెలకొన్నట్లు' (పుట 113)

ఎలాంటి విపత్తులోనైనా 'కృప' యొక్క బీజముండి తీరుతుంది అని నిస్సంశ యంగా ప్రకటిస్తాడు టోల్ (పుట 114)

ప్రకృతిని మనసు ద్వారా వీక్షిస్తే, ఆలోచన ద్వారా తిలకిస్తే దాని సజీవ లక్షణం, 'సత్వ' గుణం, స్ఫురణకు రాదు. దాని ఆకారం మాత్రమే కనిపిస్తుంది. కానీ ఆ

ఆకృతిలోని జీవనం కనిపించదు. నిజానికి ఆ జీవమే పవిత్రమైన మహా రహస్యం. (పుట 115)

సంబంధాలన్నింటిలోనూ, మనిషి నుండి ఏదైనా ఆశిస్తూనైనా వుంటావు; లేక ఏదో కారణంగా భయపడుతూనైనా వుంటావు; కోరకుండానూ, భయపడకుండానూ ప్రవర్తిల్లడం ఎంత ఆనందదాయకమో! ప్రేమ ఏమీ కోరదు, దేనిని చూచీ భయపడదు. (పుట 117)

## వధూరామ్, రామ్‌భరోసా

నా 'ఠాకూర్' నా బస్తా పక్కనే కూచోనుంటాడు. నీవు ఎక్కువ తీసుకుందామని ప్రయత్నించినా, తీసుకోనివ్వడు. నువ్వు చెప్పు; భగవంతుడెప్పుడైనా ఓడిపోయాడా? (పుట 123)

'సాధ్యమైనంత నీతిగా బతకాలి; అలా బతుకుతున్నాననే తలంపు మాత్రం ఏనాడూ రాకూడదు'

ఆదివారం దుకాణం మూసి వుంచుతావు కదయ్యా? అయినా ఆ తొట్టి నింపడానికి నువ్వు రావలసి వుందా? అని అడిగేవాళ్ళు ఎవరైనా. 'జంతువుల దాహానికి ఆదివారాలేమి వుంటై?' అని అంటూ ఇంటికి వెళ్ళిపోయేవాడు. (పుట 130).

మిత్రుడొకడు వచ్చి, వధూరామ్‌తో 'మీరు ఒంటరిగా కూచోనున్నారే?' అన్నాడు. 'లేదు బాబూ, నేను ఒంటరిగా లేను. కానీ నీవు లోనకి వచ్చిన తర్వాత ఒంటరినయాను.' అన్నాడు వధూరామ్. ఇవేం మాటలు? వీటిని ఎలా అర్థం చేసుకోవాలి? (పుట 131)

'మన సన్యాస వృత్తి, ఆ పేద రైతుల వృత్తివంటిదే, ఆనందా. వారంతా ఈడ్చుకుంటూనే బ్రతుకు సాగించాల్సి వుంటుంది. నిరుత్సాహానికి గురైతే అడుగు ముందుకు పడదు.

సన్యాస వృత్తిని స్వీకరించిన మనమైనా 'ఇంకాస్త, ఇదుగో అందుకుంటావ్, అదిగో చేరిపోతావ్' అని చెప్పుకుంటూ ముందుకు నడుస్తూ వుండాల్సి వుంటుంది.' బుద్ధుడు (పుట 137).

జీవితాన్ని దర్శించడంపైనే తన ఏకాగ్రత వుండాలి. అప్పుడే అది దర్శనమివ్వ గలదు. దానిని దర్శించడంవల్ల నాకేమి ప్రయోజనం? అనే ఆలోచన వస్తే చాలు. ఏకాగ్రత ఎగిరిపోతుంది. 'జీవితం' మాయమవుతుంది. జీవితాన్ని జీవితం కొఱకే ప్రేమించాల్సి వుంటుంది. (మిత్రశ్రీ పుట 165)

ఆత్మ, పరమాత్మని స్మరించకుండా క్షణకాలం గడిచినా, అది వ్యర్థమైనట్లే. బాధ అయినా, సుఖమయినా, ఈ క్షణంలోనే వున్నది. ఆత్మ పరమాత్మను చేరడానికై పడే తహతహ కూడా ఈ క్షణంలోనే వున్నది. (పుట 168)

అన్నాకు, చిన్నతనంలో ఓ వృద్ధ బోధకుడు, 'ప్రభువుకు' కృతజ్ఞత తెలపడానికి చిన్న చిన్న విషయాలు కనుగొంటూ వుండమని బోధించాడు. (పుట 180)

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/KT+Satyadarshanam**

* * *